

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 356 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 22, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# గన్ లైసెన్స్‌లలో.. గందరగోళం !

ప్రభుత్వ గన్ లైసెన్సుల కోసం బారులు తీరుతున్న వ్యాపారస్తులు.

రాజకీయ నాయకులకైతే లెక్కలేదు.

అధికారికంగా పోలీసులు, సైనికుల చేతుల్లో మాత్రమే గన్నులు ఉండాలి.

చట్ట పరిధిని దాటి గన్నులు వాడుతున్న ముఠాలు ఎవరు?

దేశ భద్రత కోసం, సైనికుల ప్రాణ రక్షణ కోసం గన్నులు వాడుతారు.

పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం ఆయుధాలను రక్షణగా వాడుతారు.

అడవుల్లో అన్నల చేతుల్లో గన్నులు ఉంటున్నాయా?

మత ఉన్మాదులు తర్వీధుల పేరుతో ఆయుధాలను ఎందుకు ఉపయోగిస్తున్నారు?

జర్నలిస్టుల రక్షణకు భద్రత ఎక్కడ?

దేశంలో ఎక్కువగా వ్యాపారస్తులే అంగరక్షకులతో పాటు గన్నులు వాడుతున్నారు :డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పోలీసు వ్యవస్థను అణువుగా పెట్టుకొని గన్ లైసెన్సులను పొందుతున్న వ్యక్తులపై నిఘా వర్గాలు నిఘా ఉంచాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ప్రభుత్వ గన్ లైసెన్సులను సులభతరమైన మార్గంలో పొందేందుకు రాజకీయ పలుకుబడిని వాడుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ అంగరక్షకులను పెట్టుకున్న ప్రముఖులు లాంఛనంగా గన్నులు ఎందుకు వాడుతున్నారని నిలదీశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కామెంట్స్‌పై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో ఆపరేషన్ సింధూర్‌ను నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వం దేశంలోపల ఆపరేషన్ కొంగర్ పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తోందని విమర్శించారు. గతంలో అనేకసార్లు ప్రభుత్వాలు నక్సలైట్లతో చర్చలు జరిపి సామరస్య పద్ధతిలో పోలీసు వ్యవస్థ ఆధ్వర్యంలో నక్సలైట్లను జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం బహుజన వర్గాలకు చెందిన అడవి బాట పట్టిన వ్యక్తులను మాత్రమే నక్సలైట్ల పేరుతో ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని, ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తులు మాత్రం రాజకీయ పలుకుబడిని ఉపయోగించి లొంగిపోతున్నారన్నారు. ప్రధానంగా ప్రజలను భయపెడుతూ నకిలీ గన్నులు తయారుచేస్తున్న ముఠాలను అంతమొందించడంలో ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ విఫలమవుతున్నాయన్నారు. పోలీసుల చేతిలో, సైనికుల చేతిలో మాత్రమే గన్నులు ఉండాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పలికిన

- మిగతా 2లో..

# హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.



## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు


యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా

మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు 2


# ఎట్టి "కేక"లకు ఎస్సై బదిలీ

కేయూ ఎస్సై బొజ్జ రవీందర్ వీఆర్‌ఏకు బదిలీ

వివాదాస్పద భూ కబ్జా కేసులో ఎస్సై రవీందర్‌పై విచారణ సాగుతోంది

వరుస కథనాలతో కదం తొక్కిన జై భీమ్‌పై అక్కాసు వెల్లగక్కిన ఎస్సై

అధికార విధులను దుర్వినియోగపరిచారని ప్రజా సంఘాల ఆగ్రహం

నిజాయితీకి మారుపేరైన నిఘా విభాగం ఎస్సైపై విచారిస్తోంది

క్షేత్రస్థాయి విచారణ ఆధారంగా సస్పెండ్ అయ్యే అవకాశం ఉందా?




**వరంగల్ క్రైమ్, జై భీమ్ న్యూస్:-**

కాకతీయ బాలమిత్ర పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసిన బొజ్జ రవీందర్‌ను వీఆర్‌ఏకు బదిలీ చేస్తూ వరంగల్ పో సీ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎస్సై రవీందర్‌తో పాటు మరో 8 మంది ఎస్సైలను కూడా బదిలీ చేశారు. ఎస్సై రవీందర్‌పై కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో భూమి వివాదంలో తలదూర్చి, సాధారణ పట్టాదారుల హక్కులకు వ్యతిరేకంగా భూ కబ్జాదారులకు పూర్తిగా సహకరించి ప్రహరీ గోడ కట్టించడంతోపాటు పట్టాదారులపై పలు క్రిమినల్ కేసులు నమోదు చేశారనే క్షేత్రస్థాయి ఆరోపణలు ఉన్నాయి. పట్టాదారులు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్‌తో పాటు ఇన్‌చార్జి సెంట్రల్ జోన్ డీసీపీ, నిఘా

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఎట్టి "కేక"లకు ఎస్సై బదిలీ

మొదటి పేజీ తరువాయి

| Sl. No. | Name of the Sub-Inspector of Police S/Sri | Present place of working | Now Posted |
|---|---|---|---|
| 1 | S.Rajanbabu | Jangaon PS | VR, Warangal |
| 2 | B.Rajesh Kumar | Jangaon PS | VR, Warangal attached to IT Core Cell |
| 3 | N.Krishnaveni | Mamnoor PS | Subedari PS |
| 4 | Mahammad Nissar Pasha | PCR, attached to IT Cell | Mamnoor PS |
| 5 | B.Ravinder | KUC PS | VR, Warangal |
| 6 | B.Vijay Kumar | Hanamkonda Traffic PS | KUC PS |
| 7 | E.Rathish | CSB, Warangal | Jangaon PS |
| 8 | V.Dileep | Task Force, Warangal | Kamalapur PS |

విభాగం ఏసీపీలను కలిసి ఎస్సై బొజ్జ రవీందర్ వారిని ఎన్ని రకాలుగా వేధించాడో, ఎన్ని విధాలుగా కేసులు కట్టాడో, ఎంతగా బెదిరించాడో ఆధారాలతో కూడిన నివేదిక సమర్పించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం ఆ భూవివాదంపై ఎస్సై నమోదు చేసిన కేసులపై క్షేత్రస్థాయి విచారణ సాగుతుండగా ఎస్సై బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. జై భీమ్ సంస్థ ఎస్సై రవీందర్‌పై వరుస కథనాలు రాయగా, ఆ సంస్థపై ఎస్సై తన అక్కాసును వెళ్లగక్కాడు. ముస్లిం పట్టాదారులకు తీవ్రస్థాయిలో అన్యాయం చేసి వారి హక్కులను, భూమిని, జీవన విధానాన్ని, భవిష్యత్తు నిర్మాణాన్ని పూర్తిగా దెబ్బతీసిన ఎస్సై రవీందర్‌ను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు, పట్టాదారులు ఉన్నత పోలీసు అధికారులను కోరుతున్నారు. ఇతర ఎస్సైలు తప్పులకు పాల్పడకుండా సాధారణ ప్రజల హక్కులను కాపాడే విధంగా ఎస్సై రవీందర్‌పై జరుగుతున్న విచారణ తర్వాత కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అధికార దుర్వినియోగం ఎంతటి దుర్మార్గమో ఎస్సై బొజ్జ రవీందర్‌పై జరగబోయే విచారణ త్వరలో వెలుగులోకి రాబోతుందని పట్టాదారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అధికారానికి విరుద్ధంగా పాటుపడే ఏ అధికారినైనా కఠినంగా శిక్షించాల్సిందేనని ప్రజాస్వామ్యవాదులు మొరపెడుతున్నారు. జై భీమ్ సంస్థ పోరాటానికి ఫలితం దక్కబోతోందని సంస్థ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి భూకబ్జా విషయంలో రాజకీయ జోక్యం, రాజకీయ ఒత్తిడి పోలీసు అధికారులపై ఉండకూడదని మరోసారి గుర్తుచేస్తూ, చట్టానికి, అధికారానికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తామనుకుంటే అది ఎన్నటికైనా వెలుగులోకి వస్తుందని గుర్తుంచుకోవాలని సూచించారు. తప్పును ఒప్పుగా చిత్రీకరించాలనే దుర్బుద్ధి అధికారులకు ఉండకూడదని, అది ప్రస్తుత సమాజంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని గుర్తుచేశారు.

# కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

**యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా**
**మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి**
**అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు**
**మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు**



**అమరావతి,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

# గురుకుల పాఠశాలలో విషాదం

**ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య**

**ఏలూరు,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంలో విషాదం అలముకుంది. తరగతి గదిలోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెం గ్రామానికి చెందిన పొడపాటి కావ్య (15).. జంగారెడ్డిగూడెం పట్టణంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. శుక్రవారం పాఠశాలలో భోజన విరామ సమయంలో విద్యార్థులందరూ భోజనం చేసేందుకు వెళ్లగా.. ప్లేట్ తెచ్చుకునేందుకు కావ్య తిరిగి తరగతి గది వద్దకు వెళ్లింది. భోజనం చేసేందుకు కావ్య ఎంతకీ రాకపోవడంతో.. తీసుకొచ్చేందుకు తోటి విద్యార్థులు వెళ్లారు. అయితే కావ్య.. తరగతి గదిలో చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకొని ఉండడాన్ని గమనించి కేకలు వేశారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే విద్యార్థిని మృతి చెందిందని వైద్యులు నిర్ధరించారు. ఘటనా స్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించారు. తోటి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కావ్య తండ్రి గంగాధర్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి ఉష డయాలసిస్ పేషెంట్ కావడంతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గన్ లైసెన్సులలో గందరగోళం

మొదటి పేజీ తరువాయి



మాటలను పూర్తిగా సమర్థిస్తూనే, మతాల పేరుతో తర్పీధులు, సమావేశాలు నిర్వహిస్తున్న వ్యక్తుల దగ్గర అధికారిక గన్నులు ఎందుకు ఉంటున్నాయో కేంద్ర సహాయ మంత్రి సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. అడవుల్లో అన్నల చేతుల్లో గన్నులు ఉన్నాయని ఎన్‌కౌంటర్లు చేయడం సభ్యతకు అనిపించినప్పుడు, క్రిమినల్ నేర చరిత్ర ఉన్న భూకబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ అధికారిక గన్నులు ఎన్ని లక్షల మంది దగ్గర ఉన్నాయో కేంద్ర సహాయ మంత్రి సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న గన్ లైసెన్సులకు బాధ్యులెవరో ప్రభుత్వాలు తెలపాలన్నారు. గిరిగిరి వ్యాపారస్తులు మొదలుకొని చిట్‌ఫండ్ వ్యాపారస్తులు గన్నులు ఎందుకు వాడుతున్నారని నిలదీశారు. ప్రజాసంఘాల నాయకుల దగ్గర ఒక్కరి దగ్గర కూడా గన్నులు లేకపోవడం నిజాయితీ ఉద్యమాలకు నిదర్శనమన్నారు. ఉద్యమకారులు, ప్రజా సమస్యల మీద పోరాడుతున్న వ్యక్తులు ఒక్కరూ గన్నులు వాడడం లేదని, పైగా వారిని మాత్రమే పోలీసులు ముందస్తు అరెస్టుల పేరుతో అరెస్టు చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రాణాపాయ స్థితిలో సమస్యలు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎవరికీ చెప్పుకోలేని హింస భరిస్తూ జీవిస్తున్నారే తప్ప ప్రభుత్వ అధికారిక గన్నులను ఉపయోగించుకోవడం లేదన్నారు. సమాజ హితం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులపై రాజకీయ నాయకులు కక్ష గట్టి పోలీసు అధికారుల ద్వారా తీవ్రమైన మానసిక ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని విమర్శించారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు వెంటనే అమలు చేయాలి

**ముద్ర బోయిన వెంకటేశ్వర్లు**





**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**


రాయపర్తి మండలంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాయపర్తి రాజీవ్ చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మత్స్యకారుల సమస్యలు, వారి హక్కులపై కీలక సూచనలు చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "రోజూ ప్రాణాలను పణంగా పెట్టి వృత్తి నిర్వహిస్తున్న మత్స్యకారులకు సరైన భద్రత, ఆర్థిక సహాయం, ప్రభుత్వం నుంచి తగిన గుర్తింపు ఇప్పటికీ అందడం లేదు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రత్యేక సంక్షేమ పథకాలు, ప్రత్యేక బడ్జెట్, సబ్సిడీ రుణాలు, ఆధునిక వృత్తి అభివృద్ధి కార్యక్రమాలు తక్షణమే అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, చెవ్వు కాశీనాథం, జిల్లా డైరెక్టర్ సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు షాపురం సాయిలు, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నరసింహుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు సోడపు శీను, సొసైటీ డైరెక్టర్ నరసింహుల రామ్మూర్తి, సి.హెచ్. యాకయ్య, వెంకన్న, ఎస్. ఎల్లేష్, ఎన్. సుధాకర్, జి. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో సూరత్ తరహా డైమండ్ ఫ్యాక్టరీ

**విజయవాడ,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

గుజరాత్‌లోని సూరత్ తరహాలో గుంటూరు జిల్లా మంగళగిరి కేంద్రంగా రత్నాల ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఈ ఫ్యాక్టరీ, క్లస్టర్ ఏర్పాటు కోసం 12 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. విజయవాడలో ఏపీ బులియన్, గోల్డ్, సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోయేషన్, చైన్నైలోని యునైటెడ్ ఎగ్జిబిషన్ సంయుక్తంగా శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న బీ2బీ జ్యూయలరీ ఎగ్జిబిషన్‌ను మంత్రి భరత్ లాంఛనంగా ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి విచ్చేసిన జ్యూయలరీ వర్తకులను ప్రత్యేకంగా అభినందించారు.

# నాచారంలో ఘనంగా హాఫ్ సారీ-దోతి వేడుక



**నాచారం (జై భీమ్ న్యూస్)**

నాచారం ప్రాంతంలోని సీకే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన హాఫ్ సారీ-దోతి వేడుక ఘనంగా జరిగింది. పస్థం కుటుంబం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పస్థం శివ-పస్థం శ్రావణి దంపతుల కుమార్తె మీనాక్షి, కుమారుడు జేశ్వంత్‌ల హాఫ్ సారీ-దోతి కార్యక్రమానికి బంధువులు, స్నేహితులు విరివిగా హాజరై సందడి చేశారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకకు హాల్ మొత్తం ఆకర్షణీయంగా అలంకరించగా, అతిథులను సంప్రదాయ పద్ధతిలో ఆతిథ్యం ఇచ్చారు. పిల్లలు సంప్రదాయ దుస్తుల్లో మెరిసి వేదికకు ప్రత్యేక అందాన్ని తెచ్చారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా జై భీమ్ టీవీ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ హాజరై పస్థం కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. పిల్లలకు శు భాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వేడుకను విజయవంతంగా నిర్వహించినందుకు పస్థం శివ%-%శ్రావణి దంపతులు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

**డిసెంబర్‌లో చారిత్రక నాణెళిల సదస్సు**
**బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెళిల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణెళిల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెళిల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెళిల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణెళిల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ఆకస్మిక పర్యటనలు





**టి-హబ్ బృందంతో చర్చలు**
**అకాడమిక్ విభాగాల తనిఖీలతో పాటు ఇన్నోవేషన్-స్టార్టప్ అవకాశాలపై దృష్టి**


**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి శుక్రవారం క్యాంపస్‌లోని పలు విభాగాలను ఆకస్మికంగా సందర్శించారు. బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ తదితర విభాగాల్లో బోధన, పరిశోధన కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శనలో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఆయనతో పాటు ఉన్నారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర టి-హబ్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ఆధారంగా హైదరాబాద్ టి-హబ్ ప్రతినిధుల బృందంతో వైస్ ఛాన్సలర్ సమావేశమై పలు ప్రతిపాదనలపై చర్చించారు. యువతలో స్టార్టప్ సంస్కృతి, ఇన్నోవేషన్ ప్రోత్సాహం, పరిశోధన-ఉద్యమ రంగాల అనుసంధానం వంటి అంశాలపై రెండు సంస్థలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాయి. సమావేశం అనంతరం టి-హబ్ బృందం బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ విభాగాలు, కే-హబ్‌ను సందర్శించింది. ఈ కార్యక్రమంలో యూజీసీ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కే-హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న, డాక్టర్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ఆధ్యాత్మికతతో పాటు శాస్త్రీయంగానూ ప్రయోజనకరం

**వేద పండితులు జయంతి విజయ్ కుమార్**

**హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**



పవిత్ర కార్తీక మాసం కార్తీక అమావాస్యతో ముగిసిన నేపథ్యంలో శుక్రవారం భక్తులు పోలి స్వర్గం పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. నెల రోజుల పాటు శివాలయాల్లో పూజలు, దీపోత్సవాలు, నదీ స్నానాలతో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పంచరామ క్షేత్రాలతో సహా అనేక పుణ్యక్షేత్రాల్లో ఉపవాసాలు, ప్రత్యేక అభిషేకాలు, ఆకాశ దీప దర్శనం వంటి ఆచారాలు పాటించారు. పోలి స్వర్గం రోజున 30 వత్తులతో చేసే దీపారాధనకు విశేష పుణ్యఫలం ఉందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా వేద పండితులు జయంతి విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసం శాస్త్రీయంగానూ ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఉదయం స్నానం, దీపారాధన, ఉపవాసాలకు శాస్త్రీయ ఆధారాలున్నాయి. ఈ కాలంలో వాతావరణం చల్లబడటంతో రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉంటుంది. తెల్లవారుజామున నదీ స్నానం వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది, చర్మ రోగాలు తగ్గుతాయి. దీపం వెలిగిస్తే గృహంలో గాలి శుద్ధి అవుతుంది. నువ్వుల నూనె, నెయ్యి దీపాల నుంచి వెలువడే వేడి, సుగంధం పురుగుమందుల్లా పనిచేస్తాయి. ఉపవాసం వల్ల జీర్ణ సమస్యలు తగ్గి టాక్సిన్లు బయటకు పోయి ఆరోగ్యం మెరుగవుతుంది. దీపారాధన, శ్లోక పఠనం, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది. కార్తీక మాసం ఆధ్యాత్మికతను పెంపొందించడమే కాక శరీర-మనస్సు సమతుల్యతనూ కాపాడుతుందని వివరించారు. పోలి స్వర్గంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.

## హనుమకొండలో నకిలీ డెంటల్ స్పెషలిస్ట్‌పై కేసు

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**



హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాకాజీ కాలనీలో జీఎస్ఎస్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ నడుపుతున్న దంతవైద్యుడు డాక్టర్ శేషు కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. గత కొన్నేళ్ళుగా క్లినిక్ నడుపుతున్న ఆయనకు ఎండీఎస్ డిగ్రీ లేకపోయినా పత్రికా ప్రకటనల్లో తాను స్పెషలిస్ట్ అని ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడీఏ) వరంగల్ శాఖ ఆరోపించింది. ఈ మేరకు వారు రాష్ట్ర దంతవైద్య మండలి, హనుమకొండ కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణలో ఎండీఎస్ లేనట్టు నిర్ధారణ కాగా జిల్లా వైద్యాధికారి హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా డాక్టర్ శేషు కుమార్‌పై కేసు పెట్టి దర్యాప్తు ప్రారంభించామని ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.

## పెరటి కోళ్ల పెంపకంపై మూడు రోజుల శిక్షణ ప్రారంభం




**వరంగల్, మామూనూరు, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మామూనూరు గ్రామీణ షెడ్యూల్డ్ ఉపకులాల మహిళ రైతులకు మూడు రోజుల పెరటి కోళ్ల పెంపకం వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. బిందు మాధురి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పెరటి కోళ్ల పెంపకం మహిళల ఆదాయోపాధి, ఆర్థిక స్వావలంబనకు కీలకమని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమ, ఇంటి వద్దే నిర్వహణ సౌలభ్యం ఉండటం దీని ప్రత్యేకత అని పేర్కొన్నారు. కోడి గుడ్లు, మాంసం ఇంట్లోనే అందుబాటులో ఉండటం వల్ల కుటుంబ పోషకాహార లోపాలు తొలగుతాయని వివరించారు. శిక్షణలో పెరటి కోళ్ల రకాలు, గుడ్లు-మాంస ఉత్పత్తి మార్గాలు, పోషకాహారం, శుభ్రత, టీకాలు, వ్యాధి నివారణ, యాజమాన్య విధానాలు వంటి అంశాలు ఉంటాయి. రాజశ్రీ జాతి కోళ్లు దేశవాళీ కోళ్లతో పోలిస్తే గుడ్లు, మాంస ఉత్పత్తి రెండింటిలోనూ అధిక లాభం ఇస్తాయని డాక్టర్ బిందు మాధురి తెలిపారు. డాక్టర్ సాయికిరణ్ యాజమాన్య ప్రమాణాలు, శుభ్రత, టీకా షెడ్యూల్, వ్యాధి నియంత్రణలను ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ బిందు మాధురి, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ అరుణజ్యోతి, డాక్టర్ రాజు, డాక్టర్ గణేశ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళ రైతులు పాల్గొన్నారు. శిక్షణ ముగిసే వరకు ప్రత్యక్ష ప్రదర్శనలు, డెమోలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.




## తెలంగాణలో చేపల పెంపకానికి విశాల అవకాశాలు

**నాణ్యమైన చేప పిల్లల ఎంపిక తప్పనిసరి**
**కెవీకే నిపుణులు ప్రధాన శాస్త్రవేత్త, కేంద్ర అధిపతి డా. ఎస్. బిందు మాధురి**






**మామునూరు, వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**

పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె), మామునూరులో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త, కేంద్ర అధిపతి డా. ఎస్. బిందు మాధురి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణలో చేపల ఉత్పత్తి సంవత్సరానికో కొత్త రికార్డు సృష్టిస్తోందని పేర్కొన్న ఆమె, గ్రామీణ ప్రాంతాల్లోని మత్స్యకారులు ఉత్తమ నాణ్యత గల చేప పిల్లలను ఎంచుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. సహజ నీటి వనరులు కాలుష్యానికి గురికాకుండా సంరక్షించడం అత్యంత ప్రధానమని, నీటి నిర్వహణ, ఆహార పంపిణీ, చేపల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలను శాస్త్రీయ పద్ధతుల్లో అమలు చేయాలన్నారు. చేపల్లో సంభవించే చేప పెను, తాటాకు తెగులు, కురుపులు వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చర్యలు తీసుకుంటే పెద్ద నష్టాలను నివారించవచ్చని డా. బిందు మాధురి చెప్పారు. మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పత్తి పెరిగి అధిక లాభాలు పొందవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాస్త్ర నిపుణుడు డా. జి. గణేష్, మత్స్యకారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనలో సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**



రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం హనుమకొండలోని హరిత కాకతీయకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు. పర్యటన నిమిత్తం వచ్చిన సమాచార కమిషనర్‌కు కలెక్టర్, అదనపు కలెక్టర్ మొక్కలను అందించి ఆతిథ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని స్వాగతం తెలిపారు.

## పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు

**ఎల్కతుర్తి ఇంద్రనగర్‌లో భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో కొనుగోలు ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**హన్మకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**

పత్తి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మార్కెటింగ్, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ పరిధిలోని భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోలును కలెక్టర్ సాంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వే బ్రిడ్జి వద్ద కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, వైస్ ఛైర్మన్ స్రవంతి, రైతు శ్రీనివాస్‌లు కొబ్బరికాయలు కొట్టారు. పత్తి లారీ వద్ద రిబ్బన్ కట్ చేసి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. జిన్నింగ్ మిల్లుకు ఇప్పటి వరకు వచ్చిన పత్తి పరిమాణం, రోజుకు ఎంత పత్తి చేరుతోందని, తేమ శాతం ఎంత ఉంటుందనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పత్తిని విక్రయించేందుకు వచ్చిన ఎల్కతుర్తి మండలం కేశవాపూరు రైతు శ్రీనివాస్‌తో కలెక్టర్ మాట్లాడి సాగు చేసిన ఎకరాలు, ఖర్చులు, దిగుబడి, వస్తున్న రాబడి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు శ్రీనివాస్‌కు కలెక్టర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పత్తి కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ప్రసాదరావు, మార్కెట్ కార్యదర్శి అశోక్, సీసీఐ అధికారి పంకజ్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్-శ్రీశైలం మధ్య లాంచ్ సర్వీసులు రేపటి నుంచి పునఃప్రారంభం

**హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

నాగార్జునసాగర్-శ్రీశైలం మధ్య లాంచ్ సర్వీసులు రేపటి (శనివారం, నవంబర్ 22) నుంచి మళ్లీ ప్రారంభం కానున్నాయని తెలంగాణ టూరిజం అధికారులు ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టీజీటీడీసీ ఈ నౌకాశ్రయ సేవలను తిరిగి అందుబాటులోకి తెచ్చింది. టికెట్ ధరలు: ̦ పెద్దలు - ఒక వైపు: రూ.2,000 ఎ రెండు వైపులా (రిటర్న్): రూ.3,250. పిల్లలు (5-10 ఏళ్లు) - ఒక వైపు: రూ.1,600 ఎ రిటర్న్: రూ.2,600.. టికెట్లు బుక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ tgtdc.in/home సందర్శించాలని సూచించారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# రాజశేఖర్ హత్య ముమ్మాటికి పరువు హత్యే

**కెవీపీఎస్ నేతల ఆగ్రహం**
**పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యమే కారణం**
**రాంనగర్ రౌండ్ టేబుల్ సమావేశం**



**హన్మకొండ, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్యపై కెవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ సుందరయ్య భవన్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ%ొ% రాజశేఖర్ హత్య ముమ్మాటికి పరువు హత్యే అని ఖండించారు.

**బాధిత కుటుంబాన్ని పోలీసులే వేధించారు : మంద సంపత్**

కెవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ, కులోన్మాదంతో ప్రేరేపించి దళితుడైన రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి హత్య చేసి దహనం చేయడం అత్యంత అమానవీయ చర్య. ఈ ఘటనలో ప్రభుత్వం, పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు అని విమర్శించారు. నెలరోజుల క్రితమే ఈ వ్యవహారం పోలీసుల దృష్టిలో ఉన్నప్పటికీ బాధిత కుటుంబాన్నే బెదిరించడం, రాజశేఖర్ భార్య ఇచ్చిన ఫిర్యాదు పై కూడా వెంటనే చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు.

**ఇది పరువు హత్య కాకపోతే మరేమిటి? : చుంచు రాజేందర్**

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ, రాజశేఖర్‌ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్య చేయడం స్పష్టమైన గౌరవ హత్య అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 142 కుల దురహంకార హత్యలు జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. నేతల ప్రధాన డిమాండ్లు – రాజశేఖర్ హత్యను పరువు హత్యగా నమోదు చేయాలి, కులాంతర వివాహ రక్షణ చట్టం తక్షణం తీసుకురావాలి, మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం అందించాలి, బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి, న్యాయం జరగకపోతే పోలీసు స్టేషన్ల ముట్టడికి కూడా వెనుకాడం అని మంద సంపత్ హెచ్చరించారు.

**చట్టంపై అవగాహన పెంచాలి : ఇస్లావత్ రవీందర్**

కులాంతర-మతాంతర వివాహితుల సంఘం రాష్ట్ర నేత ఇస్లావత్ రవీందర్ మాట్లాడుతూ, సమాజంలో కులాల మధ్య ఐక్యత కోసం చట్టపరమైన అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని సూచించారు.

**ప్రేమను కూడా కుల ప్రధాన్యంతో కొలుస్తున్నారు : మహిళా సంఘాల విమర్శ**

ఐడిడబ్ల్యూఎ జిల్లా సహాయ కార్యదర్శి మండవరాజు రమాదేవి, మాల మహానాడు రాష్ట్ర నేత అంకేశ్వరపు రామచంద్ర రావు మాట్లాడుతూ, ప్రేమ, అనురాగాలపై కూడా అగ్రవర్ణ భావజాలమే ఆధిపత్యం చెలాయిస్తోందని, ఇలాంటి పరిస్థితుల వల్ల యువకులు ప్రేమ వివాహాలు చేసుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దానబోయిన రాంబాబు, ఐత మారుతి, దానబోయిన శేఖర్, రమేష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలు

**ఎల్కతుర్తిలో భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం**



**హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

పత్తి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మార్కెటింగ్, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్‌లోని భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో కలెక్టర్ సాంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి పత్తి కొనుగోలును ప్రారంభించారు. అనంతరం వే బ్రిడ్జి వద్ద కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, వైస్ ఛైర్మన్ స్రవంతి, రైతు శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టారు. పత్తి లారీ వద్ద రిబ్బన్ కట్ చేసి కొనుగోలు ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. జిన్నింగ్ మిల్లుకు ఇప్పటివరకు వచ్చిన పత్తి పరిమాణం, రోజుకు చేరుతున్న మొత్తు, తేమ శాతం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పత్తి విక్రయానికి వచ్చిన ఎల్కతుర్తి మండలం కేశవాపూరు రైతు శ్రీనివాస్‌తో మాట్లాడి సాగు విస్తీర్ణం, ఖర్చులు, దిగుబడి, రాబడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు శ్రీనివాస్‌ను కలెక్టర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పత్తి కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాదరావు, మార్కెట్ కార్యదర్శి అశోక్, సీసీఐ అధికారి పంకజ్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

**సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**




**హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే సమాచార హక్కు చట్టం లక్ష్యమని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులతో (పీఐఓ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలు కోరుకున్న సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాల్సిన బాధ్యత పీఐఓలదేనని, ఆలస్యం జరిగితే ప్రజలకు న్యాయం జరగదని స్పష్టం చేశారు. విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన కేసులు, పెండింగ్ దరఖాస్తులపై నివేదికలు సమర్పించగా, దరఖాస్తుల పరిశీలన, విచారణా విధానంపై మార్గదర్శకాలు అందించారు. మే 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,000 ఆర్టీఐ దరఖాస్తులు పరిష్కరించామని, 17 జిల్లాల్లో పెండింగ్ కేసులు పూర్తిగా క్లియర్ చేశామని, 13 ప్రభుత్వ శాఖల దరఖాస్తులు పూర్తిగా పరిష్కరించామని తెలిపారు. హనుమకొండ జిల్లాలో 340 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పెండింగ్ కేసులు క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. సమీక్ష అనంతరం పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యక్ష విచారణ నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డీఆర్ఓ గణేష్, ఆర్డీఓ రమేష్ రాథోడ్ తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ అనుమతుల కోసం లంచం తీసుకుంటూ డీఈ సంధ్యారాణి ఏసీబీ వలకు

**పాలకుర్తి, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**



మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల అనుమతుల కోసం కాంట్రాక్టర్ నుంచి రూ.10,000 లంచం తీసుకుంటూ ఇరిగేషన్ & మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్యారాణి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రంగంలోనే పట్టుబడ్డారు. కాంట్రాక్టర్ సురేష్ ఫిర్యాదు మేరకు మోసపూరిత నోట్లతో ఏసీబీ బృందం దాడి చేసి లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అరెస్టు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

## ఎన్‌సిసి ట్రైనింగ్ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తుంది

### కల్నల్ రవీంద్ర కుమార్

### పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో యన్‌సిసి డే ముందస్తు వేడుకలు

**హన్మకొండ, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) డే ముందస్తు దినోత్సవ కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, ఎన్‌సిసి ట్రైనింగ్ యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఎన్‌సిసి జీవితంలో మార్గదర్శక దీపమై నిలుస్తుంది" అని పేర్కొన్నారు. అనంతరం ఆయన కళాశాల ఎన్‌సిసి యూనిట్‌ను తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, ఎన్‌సిసి కేర్‌టేకర్ డాక్టర్ బి. సువర్ణతో కలిసి యూనిట్ అభివృద్ధికి చేస్తున్న కృషిని కల్నల్ రవీంద్ర కుమార్ ప్రశంసించారు. వివిధ జాతీయ స్థాయి క్యాంపుల్లో పాల్గొని ప్రతిభ చాటిన క్యాడెట్స్‌ను కూడా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ, ఎన్‌సిసి క్యాడెట్స్ సమాజంలో ఆదర్శపూర్వక భారత పౌరులుగా తమ బాధ్యతను నిలబెట్టాలి. కళాశాలలో 108 మంది క్యాడెట్స్‌తో పటిష్టమైన యూనిట్‌ను నడుపుతున్నాము అని తెలిపారు. ఎన్‌సిసి కేర్‌టేకర్ డా. సువర్ణ మాట్లాడుతూ, కళాశాల నిరంతరం అందిస్తున్న ప్రోత్సాహంతో తమ క్యాడెట్స్ ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకుని అనేక జాతీయ స్థాయి క్యాంపుల్లో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. అరుణ, అధ్యాపక బృందం, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.







## అంతర్జాతీయ యునెస్కో కాన్ఫరెన్స్‌కు వరంగల్ యువతి రోహిణి ఎంపిక

**రాష్ట్రానికి గర్వకారణం**

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**




వరంగల్ నగరంలోని 33వ డివిజన్ పెరుకవాడకు చెందిన రంగరాజు రోహిణి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ యునెస్కో కాన్ఫరెన్స్‌కు ఎంపికయ్యారు. హనుమకొండలోని సుభేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న రోహిణి, వెనుకబడిన వర్గానికి చెందిన విద్యార్థిని. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతుల ఎంపికతో జరుగుతున్న 4వ అంతర్జాతీయ యునెస్కో మోడల్ ఎథిక్స్ ఆఫ్ న్యూరో టెక్నాలజీ కాన్ఫరెన్స్ (హాంకాంగ్)లో పాల్గొనేందుకు ఆమె ఎంపిక కావడం తెలంగాణకు గర్వకారణమని యునెస్కో తెలంగాణ స్టేట్ చాప్టర్ కోఆర్డినేటర్ ధర్మపురి రాజా గోవిందు, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత మండల పరశురాములు తెలిపారు. 2025 డిసెంబర్ 12 నుండి 15 వరకు హాంకాంగ్ యునెస్కో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కాన్ఫరెన్స్‌లో భారత్ నుంచి ఎంపికైన కొద్ది మంది ప్రతినిధుల్లో వరంగల్ యువతి రోహిణి ఒకరు కావడం విశేషమని వారు పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై ఆమె ప్రతిభకు లభించిన ఈ గుర్తింపు, కృషికి వచ్చిన గొప్ప గౌరవమని అభినందనలు తెలిపారు. రోహిణి కుటుంబ పరిస్థితులు దృష్ట్యా ఆమెకు విమాన ప్రయాణ ఖర్చులు భరించడం సాధ్యం కాకపోవడంతో, హాంకాంగ్ ప్రయాణానికి అవసరమైన వ్యయాలను తెలంగాణ ప్రభుత్వం భరించాల్సిందిగా నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నుంచి ఒక యువతి అంతర్జాతీయ ప్రతినిధిగా నిలిచే ఈ సందర్భంలో ప్రభుత్వం చేసే సహాయం ఆమె భవిష్యత్‌కు, రాష్ట్ర గౌరవానికి ఎంతో మేలు చేస్తుందని వారు అన్నారు.

## భద్రకాళి దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగానికి అంకురార్పణ

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**

భద్రకాళి దేవాలయంలో ఐదు రోజులపాటు నిర్వహించబడనున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగానికి ఈరోజు ఘనంగా అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో వైదిక మంత్రోచ్చారణల నడుమ అంకురార్పణ పూర్తి కాగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు మాట్లాడుతూ... యాగం రేపటి నుంచి ప్రారంభమై ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించనున్నట్లు. చివరి రోజున మహా పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యాగం విజయవంతం కావాలని భక్తులు ప్రార్థనలు చేస్తూ ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.



# తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌ల బదిలీలు...!!

**హైద్రాబాద్, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో 32 మంది ఐపిఎస్ లు బదిలీలు అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజ, నాగర్ కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్రా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా సుధీర్ రాంనాద్ కేకన్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజిగిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు.




# హైద్రాబాద్‌లో నకిలీ డాక్టర్లపై టీజీఎంసీ విజిలెన్స్ దాడులు






### ఐదు అక్రమ క్లినిక్‌లు సీజ్

**హైద్రాబాద్, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ ) ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ మరియు సరూర్‌నగర్ ప్రాంతాల్లో నకిలీ వైద్యులపై ప్రత్యేక విజిలెన్స్ తనిఖీలు నిర్వహించగా, ఐదు అక్రమ వైద్య కేంద్రాలు గుర్తించబడ్డాయి. ఈ దాడులకు కౌన్సిల్ వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, విజిలెన్స్ అధికారీ రాకేష్ నేతృత్వం వహించారు. చైర్మన్ డా. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డా. లాలయ్య కుమార్ మార్గదర్శకత్వంలో ఈ చర్యలు చేపట్టినట్టు టీజీఎంసీ ప్రకటించింది.

**అంబర్‌పేట్‌లో మూడు, సరూర్‌నగర్‌లో రెండు అక్రమ క్లినిక్‌లు గుర్తింపు..**

అంబర్‌పేట్ ప్రాంతం శ్రీ శ్రీనివాస మెడికల్, జనరల్ స్టోర్ అండ్ క్లినిక్ నిర్వాహకులు సి. మోహన్ రెడ్డి (బి.ఎస్సీ) పటేల్ నగర్ ప్రేమ్ సాయి క్లినిక్ నిర్వహకులు పి.యూ.ఎన్. రెడ్డి (బిహెచ్ఎంఎస్) ప్రీం నగర్, సాయి సాకేత్ క్లినిక్ నిర్వహకులు కే. శ్రీనివాస్ (బిఈఎంఎస్) స్థలం: ప్రీం నగర్ సరూర్‌నగర్ ప్రాంతం, శ్రీ వెంకటేశ్వర క్లినిక్ నిర్వహకులు నవీన్ (బి.ఎస్సీ) లింగోజిగూడ, కే.ఎస్.ఆర్ స్పెషలిటీ క్లినిక్ నిర్వహకులు వి. కలిదాస్ (ఎం.ఎస్సీ ) భగత్ సింగ్ నగర్. అపరాధాలు వెలుగులోకి - తనిఖీల్లో అర్హతలు లేని వ్యక్తులు అలోపతి వైద్యంలో వాడే యాంటీబయోటిక్స్, నొప్పి మందులు, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు వంటి ప్రమాదకర ఔషధాలను రోగులకు ఇవ్వడం నిర్ధారించినట్లు టీజీఎంసీ తెలిపింది. ఇలాంటి నకిలీ వైద్యం కారణంగా కిడ్నీ వైఫల్యం, ఔషధ ప్రతిరోధకత (ఏఎంఆర్), ప్రాణాపాయం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు సంభవించే ప్రమాదం ఉందని కౌన్సిల్ హెచ్చరించింది.

**కఠిన చర్యలు.. కేసులు నమోదు..**

ఈ అక్రమ వైద్య కేంద్రాలపై ఎన్ఎంసీ, టీఎంపీఆర్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడానికి టీజీఎంసీ సిద్ధమవుతోంది. అలాగే హెూమియోపతి వైద్యుడు పున్ రెడ్డి పై ఆయుష్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కౌన్సిల్ స్పష్టం చేసింది. ప్రజలకు హెచ్చరిక - టీజీఎంసీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నకిలీ డాక్టర్ల వద్ద చికిత్స తీసుకోవడం ప్రాణాంతకం. తప్పనిసరిగా అర్హత ఉన్న, రిజిస్టర్డ్ వైద్యులను మాత్రమే సంప్రదించండి అని సూచించింది. అక్రమ వైద్యులపై ఫిర్యాదులు పంపేందుకు వాట్సాప్ హెల్ప్‌లైన్ కూడా అందుబాటులో ఉంది.. 91543 82727 తెలంగాణ మెడికల్ కౌన్సిల్, హైదరాబాద్ వారు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

### ఎంపీ పోరిక బలరాం నాయక్

### దిశా సమావేశంలో జల సంరక్షణ అవార్డుతో కలెక్టర్‌కు సన్మానం






**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఫలప్రదంగా అమలు చేసి జిల్లాను ప్రగతి పథంలో నడపాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన దిశా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. జల సంరక్షణ కేటగిరి-2లో దేశంలోనే మొదటి స్థానం సాధించిన జిల్లాకు ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు, రూ. కోటి నగదు అందిన సందర్భంగా ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే నాగరాజు కలెక్టర్ డాక్టర్ సత్య శారదను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్, ఎన్ఎఫ్ఎస్, ఎన్ఎస్ఏపీ, డీడీయూజీకేవై, స్వచ్ఛ భారత్, అమృత్ 2.0, పీఎంఈజీపీ, రూర్బన్ మిషన్ తదితర పథకాల అమలు, నిధుల వినియోగంపై సమగ్ర సమీక్ష జరిగింది. పేద, గిరిజన కుటుంబాలకు పథకాలు ఆటంకం లేకుండా చేరేలా చూడాలని, ఖాళీ ప్రభుత్వ భూముల్లో కూరగాయల సాగు చేసి హాస్టళ్లకు సరఫరా చేయాలని, గిరిజన సంక్షేమానికి 275వ ఆర్టికల్ కింద ప్రత్యేక బడ్జెట్ సాధించేందుకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ సారయ్య విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎమ్మెల్యే నాగరాజు అక్షయపాత్ర విస్తరణ, మండలస్థాయి స్పోర్ట్స్ అధికారుల నియమక, కిశోర రక్ష హెల్త్ కార్డుల విస్తరణ, సీఎస్ఆర్ నిధుల సద్వినియోగం సూచించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు రూపొందించి గ్రామీణాబి వృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా శాఖాధిపతులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై దుగ్గొండి పీహెచ్‌సీలో సమీక్ష

### ప్రభుత్వ లక్ష్యాల సాధన సమిష్టి బాధ్యత - డాక్టర్ రవీంద్ర నాయక్





**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ శుక్రవారం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. సాంబశివరావు, ప్రోగ్రాం అధికారులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. సమావేశంలో డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య లక్ష్యాల సాధన ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. పీహెచ్‌సీలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు సక్రమంగా పనిచేయాలని, ఆశా కార్యకర్తల నుంచి వైద్యాధికారుల వరకు సమయపాలనతో సేవలు అందించాలని సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణ చర్యలు సంతృప్తికరంగా ఉన్నా మలేరియా, డెంగ్యూ కేసులు పెరగకుండా జాగ్రత్తలు బలోపేతం చేయాలని ఆదేశించారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై నిరంతర సర్వేలు, త్వరిత పరీక్షలు-చికిత్సలు అందించాలని తెలిపారు. గర్భిణుల పూర్తి నమోదు, టీకాలు, అన్ని సేవలు చేరేలా చూడాలని, అనవసర సిజేరియన్‌లు తగ్గించి సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని అవగాహన కల్పించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ రవీంద్ర నాయక్‌ను డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రోగ్రాం అధికారులు పూల బొకేతో స్వాగతం పలికారు. సమావేశంలో డాక్టర్ ప్రకాష్ (డిప్యూటీ డీఎంహెచ్ఓ), డాక్టర్ రవీందర్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ కిరణ్ రాజ్, డాక్టర్ రాకేష్, పల్లె దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

### కలెక్టర్ స్నేహ శబరీష్‌కు ఆర్మీ అధికారుల ధన్యవాదాలు



**హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పది రోజులపాటు నిర్వహించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అభ్యర్థులు రాత పరీక్షలో ఉత్తీర్ణులై రన్నింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్, మెడికల్ టెస్టులు పూర్తి చేసుకున్నారు. ర్యాలీ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కల్నల్ సునీల్ యాదవ్, మేజర్ ప్రకాష్ చంద్ర రాయ్ ప్రకాష్ తదితర ఆర్మీ అధికారులు కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. జ్ఞాపిక అందజేశారు.

# జిల్లాలో గ్రామ పంచాయితీల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

### కృష్ణ ఆఫీస్ వద్ద కీలక సమావేశం

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీల సాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్య అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారులుగా నియమితులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ), సహాయక జిల్లా ఎన్నికల అధికారులు, మండల పంచాయితీ అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో స్టాండింగ్ ప్యానెల్ సభ్యుల గుర్తింపు, తప్పులేని నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి కీలక అంశాలపై కలెక్టర్ సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల నియమ నిబంధనలకు కచ్చితంగా కట్టుబడి పనిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ప్రణాళిక అధికారి, మండల/డివిజనల్ అధికారులు, ఇతర ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ వంశీకృష్ణ

**సెల్‌ఫోన్ లైట్లతోనే ఏఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలన**



**పెద్దపల్లి, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

రామగుండం ఏఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈరోజు పర్యటించారు. అయితే ఆయన పర్యటనకు సంబంధించి అధికారులు కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో, ఎంపీ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. స్థలంలో ఎలాంటి లైటింగ్ లేదా ఇతర ఏర్పాట్లు లేకపోవడంతో ఎంపీ వంశీకృష్ణ సెల్‌ఫోన్ల లైట్ల వెలుతురులోనే స్థల పరిశీలన చేపట్టారు. ఈ దృశ్యాలు కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలను ఆగ్రహానికి గురిచేశాయి. గత సంవత్సరకాలంగా ఎంపీ వంశీకృష్ణ కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుక్ మాండవీయతో చేసిన చర్చల ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం ఏఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థలాన్ని పరిశీలించడానికి ఎంపీ వచ్చారు. అయితే అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. ఎంపీని అవమానపరిచారని ఆరోపిస్తూ కార్యకర్తలు భారీగా నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీతో పాటు ఈఎస్ఐ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు వినిపించాయి. ఎన్ని అడ్డంకులు వచ్చినా, కార్మికుల సౌకర్యం కోసం ఏఎస్ఐ ఆసుపత్రిని తప్పకుండా తీసుకువస్తా అని వంశీకృష్ణ స్పష్టంగా ప్రకటించారు.

## పర్మిషన్ లేని ప్రైవేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలి

**ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్**



**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**

పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులపై లక్షల్లో ఫీజుల దోపిడీ చేస్తున్నప్పటికీ, జిల్లా అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు చర్య అని ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం సమీపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మంద నరేష్ మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు లేకుండా వందలాది ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలు నడుస్తున్నాయని, అలాంటి అక్రమ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాలు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించినా, కలెక్టర్ సమయం ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పోలీసులతో విద్యార్థి నాయకులపై దాడి చేయించడం ప్రజాస్వామ్యానికి అవమానం అని విమర్శించారు.

**పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన ఏబిఎస్ఎఫ్..**

శాంతియుతంగా ధర్నా చేస్తోన్న విద్యార్థులపై సుబేదార్, సీఐ బృందం దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన చర్య అంటూ నరేష్ మండిపడ్డారు. సంబంధిత పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు.

**ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీపై ఆరోపణలు..**

తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘాలపై తప్పుడు ప్రచారాలు చేయడం దారుణమని మండిపడ్డారు. నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భారీ ఆందోళనలకు హెచ్చరిక – ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించకపోతే, జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మంద నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు అర్షం, చరణ్, విజయ్, భరత్, పీటర్, వేణు, కార్తీక్, ఈశ్వర్, కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై సుప్రీం సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి

**సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకుడు కొత్తపల్లి రవి డిమాండ్**




**హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ ముమ్మాటికీ బూటకమని, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలో పార్టీ, ప్రజాసంఘాల కార్యాడర్ సమావేశంలో మాట్లాడిన ఆయన – గుత్త పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాద శక్తుల ప్రయోజనాల కోసం భారత సైన్యాన్ని ప్రజలపై ఉసిగొల్పడం అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. నక్సలైట్ల ఏరివేత పేరుతో మధ్య భారత ఖనిజ సంపదపై అధిపత్యం సాధించేందుకు మోడీ–అమిత్ షా కుట్ర చేస్తున్నారని, ఆదివాసులను అటవీ భూముల నుంచి బలవంతంగా తరిమేయడానికి మానవ హననం జరుగుతోందని ఆరోపించారు. “ఆపరేషన్ కాగర్”ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మారేడుమిల్లి బూటకపు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మాడవి హిడ్మా, హేమ, రాజే తదితర అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో చిర్ర సూరి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, అర్షం అశోక్, మైదం పాణి, సాబిరి, కానీ మోహన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్‌లో ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ క్రైమ్ న్యూస్):-**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలతో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. ఓ రమేష్ (మామూనూరు) వీఆర్‌గా బదిలీ ఈ. శ్రీనివాస్ (ఐటీ కోర్) మామూనూరు. ఏ. ప్రవీణ్ (వీఆర్) ఐటీ కోర్ సెల్. ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వచ్చాయి.



In pursuance of the orders issued vide reference cited above, the following Inspectors of Police of Warangal Police Commissionearte are transferred and posted to the places noted against them on administrative grounds with immediate effect.

| Sl. No. | Name of the Inspector of Police S/Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | E.Srinivas | PCR, Warangal attached to IT Core Cell | SHO, Mamnoor PS vice Sri O.Ramesh, Inpr transferred out |
| 2 | O.Ramesh | SHO, Mamnoor PS | VR, Warangal |
| 3 | A. Praveen | VR, Warangal | VR, Warangal and attached to IT Core Cell |

The ACsP - CSB, Mamnoor and CCRB are requested to take necessary action accordingly and relieve the above Inspectors of Police immediately, with instructions to report at their new places and intimate the date of relief to this office.

## ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ

**నవంబర్ 28న హనుమకొండలో విశాల సభ**



**హనుమకొండ, నవంబర్ 21(జై భీమ్ న్యూస్)**

టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 28న జరగనున్న ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టరేట్ పరిధిలోని టీఎన్జీవో భవన్లో ఉమ్మడి జిల్లా టీఎన్జీవో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, కేంద్ర సంఘం నేతలు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ముజీబ్ నాయకత్వంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఉద్యోగుల సాధన సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆరు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. “ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమే. వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత” అని రాజేందర్ తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ, కింది స్థాయి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై భారీ ఒత్తిడి ఉందని, అందుకే ఈ సాధన సభ అత్యంత ప్రాధాన్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి 28న జరిగే సాధన సభ కీలక వేదిక అవుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి పెద్ద సంఖ్యలో హనుమకొండకు తరలివస్తామని తెలిపారు. ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించిన అనేక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కార డిమాండ్‌తోనే ఈ సాధన సభ చేపట్టినట్లు తెలిపారు. ములుగు జిల్లాలోనూ ఉద్యోగుల భారీ సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సర్వర్ హుస్సేన్ మాట్లాడుతూ, పెన్షనర్లు కూడా ఈ సభకు భారీగా హాజరవుతారని, పెండింగ్ పెన్షన్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు బైరి సోమయ్య, గాజే వేణుగోపాల్, మేడి చైతన్య, నాగరాజు, పుల్లూరు వేణుగోపాల్, పనికేల రాజేష్, శ్యామ్ సుందర్, రాము నాయక్, సదానందం, రాజేశ్ ఖన్నా, సురేష్, సలీం, భరత్, గౌతం, భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, అనూప్, పృథ్వి, ప్రణయ్, సరస్వతి, ఉదయ్, నరేష్, అశోక్, ఉదయ్ కుమార్ రెడ్డి, ఆదిత్య, వినయ్, సతీష్, సారయ్య, లక్ష్మీ నరసయ్య, రమేష్, వెంకన్న, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ

### పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయాలు వచ్చే అవకాశం

**హైద్రాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 25న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై చట్టపరమైన సంక్లిష్టత, గవర్నర్ పరిధిలో ఉన్న బిల్లులు వంటి అంశాలు పెండింగ్‌లో ఉండటంతో, ఈ సమావేశం అత్యంత కీలకంగా మారింది.

**42శాతం బీసీ రిజర్వేషన్ వివాదం ౹ పంచాయతీ ఎన్నికలపై స్పష్టత?**

**కేబినెట్‌లో ప్రధాన చర్చ అంశం పంచాయతీ రాజ్ ఎన్నికలు.**

సర్కారు ఏర్పాటు చేసిన డెడికేటెడ్ బీసీ కమిషన్ పంచాయతీలు, వార్డుల వారీగా రిజర్వేషన్లపై నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో ౹ ఎస్సీ – 15%–%16శాతం, ఎస్టీ – 6%–%10శాతం, బీసీ – 27శాతం వరకు మొత్తం రిజర్వేషన్లు 50శాతం దాటకుండా చూసే విధంగా సిఫార్సులు చేసినట్లు ప్రభుత్వం భావిస్తోంది. డిసెంబర్ 20లోపు మూడు విడతల్లో ఎన్నికలను పూర్తి చేయడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, రిజర్వేషన్ల ఇష్యూపై స్పష్టత వచ్చే వరకు నోటిఫికేషన్ సాధ్యం కాదని భావిస్తున్నారు.

**కాంగ్రెస్ హామీ – బీసీలకు 42శాతం కోటా అమలు సమస్య**


2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ మున్సిపాలిటీస్ (తృతీయ సవరణ) బిల్లు 2025, తెలంగాణ పంచాయతీ రాజ్ (తృతీయ సవరణ) బిల్లు 2025 నియమాలను అసెంబ్లీలో ఆమోదించారు. అయితే గవర్నర్ ఆమోదం లేకపోవడంతో బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. దీనితో ప్రభుత్వం జీవో ఎంఎస్ నం. 9 ద్వారా 42శాతం కోటాను అమలు చేయగా, హైకోర్టు దానిపై స్టే విధించింది. హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు నిలిపివేయనందున, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 14 ఎంపీటీసీ స్థానాలు, 27 గ్రామ పంచాయతీలు, 246 వార్డుల్లో ఎన్నికలు నిలిచిపోయాయి.


**కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ అనుమతి.. కేబినెట్‌లో చర్చించే అవకాశాలు**

ఈ సమావేశంలో మరో ముఖ్య అంశం ౹ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై నమోదైన డీఐబీ కుంభకోణం ఇతర అనుబంధ కేసులు – విషయాల్లో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరాలా? అనే అంశంపై కేబినెట్ చర్చించనుంది. ఇతర అజెండాలు – కేబినెట్ సమావేశంలో ఇవికూడా చర్చకు వచ్చే అవకాశముంది. రైతు భరోసా కేంద్రాల బలోపేతం, గిగ్ వర్కర్ల సంక్షేమ మార్పులు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ఏర్పాట్లు, శాఖల వారీగా అభివృద్ధి పనుల తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ విడిచిపెట్టొద్దు

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**





**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ క్రైమ్ న్యూస్):-**

పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తూనే తమ వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యంపైనా సమాన శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. శుక్రవారం కమిషనరేట్‌లో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటైన రెండు రోజుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో విభాగాల నిపుణులు పాల్గొని ఈసీజీ, 2డి ఈకో, ఎల్ఎఫ్‌టీ, ఆర్‌బీఎస్, సీబీపీ, బీఎండీ టెస్టులు చేశారు. “పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరు” అని కమిషనర్ అన్నారు. మెడికవర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ రూ.5 లక్షల విలువైన మందులు అందజేసింది. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

**డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం**
**కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు**

**రాజన్నసిరిసిల్ల,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.'ఇన్నేళ్లుగా ఎలాంటి రిమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు. మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

**మరింతగా క్షీణించినట్లు గుర్తింపు**
**స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు**
**ప్రజలను హెచ్చరించిన అధికారులు**

**న్యూఢిల్లీ,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు- వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గీ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

## బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలు

**కోల్‌కతా పరిసరాల్లోనూ ప్రభావం**

**ఢాకా,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 5.2 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం 10 గంటల 8 నిమిషాల ప్రాంతంలో ఘోరాశల్ దగ్గర భూప్రకంపనలు సంభవించాయి. యునైటెడ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. నార్సింగ్డికి 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇక, బంగ్లాదేశ్‌లో భూకంపం రావటంతో కోల్‌కతాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఇళ్లలోని ఫ్యాన్లతో పాటు ఇతర వస్తువులు అటు, ఇటు ఊగాయి. దీంతో జనం భయపడిపోయారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పెద్ద సంఖ్యలో జనం వీధుల్లోకి వచ్చి చేరారు. అయితే, భూ ప్రకంపనల కారణంగా ఎవరైనా చనిపోయారా? లేక గాయాలు అయ్యాయా? అన్న దానిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. భూ ప్రకంపనలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.బంగ్లాదేశ్‌లో భూ ప్రకంపనలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ వీడియోలో ఢాకాలోని బద్దా లింక్ రోడ్ ఏరియాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో వీధిలోకి వచ్చి నిలబడ్డారు. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్స్ స్వల్పంగా కంపిస్తూ ఉన్నాయి. జనం భయంభయంగా అటు, ఇటు చూస్తూ ఉన్నారు. కొంతమంది వాటిని వీడియో తీస్తూ ఉన్నారు.

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**
**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

**రాయపూర్,నవంబర్21(జై భీమ్ న్యూస్) :**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

## నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

**అధికారులను అప్రమత్తం చేసన మంత్రులు**
**యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు**

**అమరావతి,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. ఆందోళన వద్దని గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తమై నష్టాన్ని గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. గండిని పూడ్చేయటంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం పెరిగింది. దీంతో వాగు పరీవాహక ప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. ఈక్రమంలో అధికారులు అప్రమత్తమై శుక్రవారం ఉదయం గండిని పూడ్చారు.నాగార్జున సాగర్ కుడికాలువ కట్టకు గండి పడింది. కారంపూడి ఎస్కేప్ ఛానల్ వద్ద అర్ధరాత్రి వేళ కట్టకు గండి పడింది. కాలువకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ పోతోంది. వీరుల తిరునాళ్లలో ఏర్పాటు చేసిన దుకాణాల్లోకి నీరు చేరింది. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలీక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు హుటాహుటిన గండిపడ్డ చోటుకు చేరుకున్నారు. గండిని పూడ్చే పనులు చేపట్టారు. ప్రాజెక్టు వద్దే నీటిని నిలుపుదల చేయాల్సి ఉందని స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు కట్టను ధ్వంసం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం కుంభకోణంలో రిమాండ్ పొడిగింపు

**అమరావతి,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ ముగియడంతో అధికారులు వారిని విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను జిల్లా జైలు నుంచి న్యాయస్థానానికి తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుంచి మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను హాజరుపరిచారు. ఈక్రమంలో ఏపీ మద్యం కేసు నిందితులకు న్యాయస్థానం డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన నిందితులు మినహా మిగతా వారికి రిమాండ్ పొడిగించింది.

## వరంగల్ కమిషనరేట్‌లో 8 మంది ఎస్‌ఐల భారీ బదిలీలు

| Sl. No. | Name of the Sub-Inspector of Police S/Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | S.Rajanbabu | Jangaon PS | VR, Warangal |
| 2 | B.Rajesh Kumar | Jangaon PS | VR, Warangal attached to IT Core Cell |
| 3 | N.Krishnaveni | Mamnoor PS | Subedari PS |
| 4 | Mahammad Nissar Pasha | PCR, attached to IT Cell | Mamnoor PS |
| 5 | B.Ravinder | KUC PS | VR, Warangal |
| 6 | B.Vijay Kumar | Hanamkonda Traffic PS | KUC PS |
| 7 | E.Rathish | CSB, Warangal | Jangaon PS |
| 8 | V.Dileep | Task Force, Warangal | Kamalapur PS |

**వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ క్రైమ్ న్యూస్):-**

పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం 8 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లకు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలు తక్షణమే అమలు. ఎస్. రాజనబాబు జంగాం.. వీఆర్ వరంగల్ బి. రాజేష్ కుమార్ - జంగాం ? వీఆర్ (ఐటీ కోర్ అటాచ్) ఎన్. కృష్ణవేణి - మామూనూరు ? సుబేదారి.. మహమ్మద్ నిస్సార్ పాషా - పీసీఆర్ ఐటీ సెల్ ? మామూనూరు. బి. రవీందర్ - కేయూసీ.. వీఆర్ వరంగల్. బి. విజయ కుమార్ - హన్మకొండ ట్రాఫిక్ ? కేయూసీ.. ఈ. రతీష్ - సీఎస్బీ.. జంగాం. వి. దిలీప్ - టాస్క్ ఫోర్స్.. కమలాపూరం.

## "మీ కాళ్లు మొక్కుతా సారు.. పత్తి కొనండి"

**సీసీఐ కేంద్రం వద్ద రైతు మల్లేశ్ కన్నీళ్లు**



**జడ్చర్ల, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):-**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఇండస్ట్రియల్ పార్క్‌లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. అలంపూర్ ప్రాంతానికి చెందిన రైతు మల్లేశ్ 90 క్వింటాళ్ల పత్తిని వాహనంలో తీసుకొచ్చాడు. అధికారులు 30 క్వింటాళ్లు మాత్రమే తీసుకొని మిగతా పత్తి నాసిరకమని తిరస్కరించారు. "అన్నీ ఒకే పత్తి సారు దయచేసి కొనండి" అంటూ రైతు మల్లేశ్ అధికారుల కాళ్లకు పడి ఏడ్చిన దృశ్యం అక్కడున్నవారిని కలచివేసింది. అయినా అధికారులు మరో స్లాట్ బుక్ చేసుకుని రమ్మని పంపారు. వాహన అద్దె భరించలేని పరిస్థితిలో ఉన్నానని, మళ్లీ స్లాట్ వచ్చినా ఎప్పుడో తెలియదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది.

## అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా

**ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేస్తూ ఆదేశం**

**న్యూఢిల్లీ,నవంబర్21(జై భీమ్ న్యూస్):**

అల్ ఫలా యూనివర్శిటీ కార్యకలాపాలపై నిఘా కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఫరీదాబాద్ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన సిట్‌యూనివర్శిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తోందని అన్నారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్శిటీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశామని, అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి యూనివర్శిటీకి చెందిన పలువురు వైద్యులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ర్యాప్తు సంస్థలు క్యాబ్ డ్రైవర్, మతాధికారి, ఉర్దూ ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. క్యాబ్ డ్రైవర్ ధౌజ్ గ్రామానికి చెందినవారు కాగా, మిగిలిన ఇద్దరు నుహ్ జిల్లాకు చెందిన వారని పేర్కొన్నాయి. సోహ్నా సమీపంలోని రాయ్‌పూర్ గ్రామంలోని షాహిజామా మసీదు నుండి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

జై భీమ్ POWER OF PEOPLE




# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

### 23న రాజాసాబ్ నుంచి పాట విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

# వారణాసిలో..రక్తం తాగే సీన్




### ఛిన్నమస్తాదేవి రూపంగా ఊహాగానాలు

దర్శక ధీరుడు రాజమౌళి ఒక సినిమా తెరకెక్కిస్తున్నాడంటే..వడుదలయ్యే వరకు కథపై చర్చిస్తూనే ఉంటారు. తాజాగా ఇప్పుడు వారణాసిపై ఎవరికి వారు తమ ఊహలను జోడించి కథలు అల్లుతున్నారు. జక్కన్న మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అందరిలా వీడియోని రిలీజ్ చేయకుండా సినిమా కథను తెలిపే ప్లేసెస్, షాట్స్ ను చూపించి వారణాసి టైటిల్ ను రిలీజ్ చేశారు. అందులో ఒక్క షాట్ ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ చేసింది. అదే ఒక దేవత షాట్.. ఆ దేవత చాలా భయంకరంగా కనిపిస్తుంది. నగ్నంగా ఉన్న ఆ దేవత ఒక చేతిలో కత్తి.. ఇంకో చేతిలో తన తలను పట్టుకొని.. సంభోగంలో ఉన్న స్త్రీపురుషుల మీద కాళ్లు పెట్టి.. తన మెడ నుంచి మూడు రక్తధారల్లో.. రెండు కింద ఉన్న ఇద్దరు ఆడవారు చెరో వైపు తాగుతుండగా.. మూడో రక్తధార.. డైరెక్ట్ గా చేతిలో ఉన్న తల నోట్లోకి వెళ్తున్నట్లు కనిపించింది. దేవతలందరిలో చాలా పవర్ ఫుల్ దేవతగా కొలవబడే ఛిన్నమస్తా దేవినే ఆ షాట్ లో కనిపించే దేవత. ఛిన్నా అంటే ఖండించినా అని అర్థం.. మస్తా అంటే తల.. తన తలను తానే ఖండించుకోవడంతో ఆమెకు ఛిన్నమస్తా దేవి అనే పేరు వచ్చింది. ఇక అలా ఖండించడం వెనుక ఉన్న కథను చాలామంది చాలారకాలుగా చెప్పుకొస్తారు. అందులో ఒకటి.. మందాకినీ నదిలో పార్వతి దేవి స్నానం ఆచరిస్తుండగా ఆ నీటిలో ఉన్న మాయనో ఏమో తెలియదు కానీ దేవికి కామ కోరిక రగులుతూ ఉంటుంది. సమయం కానీ సమయంలో ఇలాంటి కోరిక రావడంతో పార్వతి దేవి కోపోద్రికురాలు అవుతుంది. ఇంకోపక్క తనతో పాటు స్నానం ఆచరిస్తున్న చెలికత్తెలు అయిన డాకిని, వర్ణినిలకు తీవ్ర ఆకలి వేస్తుంటుంది. వారు దేవిని తమకు చాలా ఆకలి వేస్తుందని అడుగుతారు. ఇక అన్నపూర్ణాదేవి అయిన పార్వతి దేవి.. ఆకలి అన్నవారి ఆకలి తీర్చడానికి తనను తానే ఆహారంగా మార్చుకుంది. శరీరంలో రగులుతున్న కామాన్ని ఆపడానికి.. రతీ మన్మథుల శరీరాల మీద నిలబడి.. తన తలను తానే ఖండించుకొని.. డాకిని, వర్ణినిలకు రక్తాన్ని ఇచ్చి ఆకలి తీరుస్తోంది. మరో రక్తధార నేలమీద పడితే.. తన రక్తంతో సృష్టి నాశనం అవుతుందని.. తన నోటికే ఆ రక్తధారను అందిస్తుంది. పార్వతి దేవిని అలా చూస్తే ఎవరికైనా గగుర్పాటు పుడుతుంది అని చెప్పొచ్చు. పార్వతి దేవి ఈ రూపాన్ని రౌద్ర రూపంగా పూజిస్తారు. ఇక వారణాసికి ఛిన్నమస్తా దేవికి సంబంధం ఏంటి అంటే.. రణ కుంభ( పృథ్వీరాజ్ సుకుమారన్) ఈ సినిమాలో ఒక తంత్ర విద్యను అభ్యసిస్తాడు. అందులో భాగంగానే ఈ దేవతకు పూజ చేస్తాడు. ఇక ఆ శక్తితో మందాకినీ(ప్రియాంక చోప్రా)ను అంతమొందించే ప్రయత్నంలో రుద్ర( మహేష్ బాబు) ఆమెను కాపాడడానికి వస్తాడు..అని నెటిజన్స్ చెప్పుకుంటున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే సినిమా విడుదలయ్యేవరకు ఆగాల్సిందే.




# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

### అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ

అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్ట్‌లతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, డౌన్ టు ఎర్త్ యాక్టర్. ఆయనతో వర్క్ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది. ఎలాంటి రిలేషన్ లేకుండా పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారని ఆశ్చర్యపోయా. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అందరూ తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఆ అభిమానం మరింత పొందాలని కోరుకుంటున్నట్లు భాగ్యశ్రీ వెల్లడించింది.

# భన్సాలీ ప్రొడక్షన్ నుంచి మరో లవ్ స్టోరీ

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు జీ స్టూడియోస్, భన్సాలీ ప్రొడక్షన్స్ కలిసి ఒక భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి 'దో దీవానే షెహర్ మే' అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. ఇందులో బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటించబోతున్నారు. లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంకి రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ, ప్రేరణ సింగ్, ఉమేష్ కుమార్ బన్సాల్, భరత్ కుమార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియోను పంచుకుంది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే మెట్రో లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.

